తరణి రాజకుమార్

# ఈ తరం మనుషులు

▦ డోర్స్ దగ్గరకు వేసియున్నాయి. ముందుకు తోసాడు రాంబాబు. గదంతా చిమ్మ చీకటిగా వుంది. వెతుక్కుంటూ స్విచ్ బోర్డ్ వద్దకు వెళ్ళి స్విచ్ వేసాడు. గదంతా చిందరవందరగా వుంది. ఏ వస్తువులు ఎక్కడ వుండాలో వాటి స్థానాల్లో అవి లేవు. రాంబాబుకు ఇదేం కొత్తగాదు. అర్ధాంగిగారు అలిగారని తెలుసుకోవటానికి చాలా తక్కువ సమయం పట్టింది.

శ్రీదేవి పడకగదిలో నిద్రపోతున్న భంగిమలో పడుకుంది. అందమైన నటనని అసుభవజ్ఞుడు రాంబాబుకు ఎప్పుడో తెలుసు.

"శ్రీదేవీ" పిలిచాడు. అటునుంచి ఏ జవాబు రాలేదు. మళ్ళీ పిలిచాడు.

డబుల్ కాట్ మీది మెత్తటి శరీరం సుతిమెత్తగా కదిలి సన్నగా తీయగా మూలిగింది. రాంబాబుకు ధైర్యం వచ్చింది. గుండెలనిండా గాలిపీల్చుకుని ఈజీగా వదిలాడు.

"ఇలా రోజు రోజుకీ పాపాయిలా అలుగుతూంటే అందరూ ఏమనుకుంటారు. పైగా నాకు కోపం వస్తుంది తెలుసా!" అన్నాడు ఆమెపై చేయివేస్తూ.

ఆ మాట రాంబాబు అనకుండా ఉండివుంటే బావుండేది.

అతడి చేయి విదిల్చికొట్టి మెరుపులా లేచింది.

రాంబాబు ప్రయత్నం బెడిసికొట్టడంతో నెమ్మదిగా లేచి బట్టలు మార్చుకోసాగేడు.

"మరి మీరు చేసిన నిర్వాహకం ఏమిటి? ఆఫీసవ్వంగానే అయిదింటికే వచ్చేస్తానన్న మనిషేనా? పార్కు కెళదామని, బీచికి తీసుకెళతానని ప్రేమంతా ఒలకబోసారుగా గంటల తరబడి ఎదురుచూసి ఎదురుచూసి విక్కచచ్చి పడియున్నాను. తెలుసా" అంది ఈసడింపుగా.

రాంబాబు బట్టల్ని హేంగర్‌కు తగిలించి, సిగరెట్ వెలిగించి శ్రీదేవి ప్రక్కగా కూర్చున్నాడు.

"సారీ స్వీటీ! జూ'లోంచి బయటపడాలంటే తలప్రాణం తోక్కొచ్చింది. ఎందుకో మా సింహంగాడు యమ సీరియస్‌గా ఉన్నాడు. దానికి ఫలితంగా జీవాలందరికీ ఓవర్ వర్క్ అప్పగించి హంటర్ పట్టుక్కూర్చున్నాడు" అన్నాడు.

శ్రీదేవి నమ్మలేదు. మూతితిప్పుతూ ముఖం తిప్పుకుంది.

రాంబాబు బ్రతిమలాడే ధోరణిలో ముందుకు ఒరిగాడు.

అప్పటికే ఆమె పులుముకున్న ఫ్రెంచి పరిమళాలు అంచెలంచెలుగా వ్యాపిస్తూ రాంబాబును 'మరో మనిషి'ని చేశాయి.

రాంబాబు ఆవేశంగా ముందుకు వంగి ముద్దు పెట్టుకున్నాడు.

అతని పెదాల వలకరింపుకు శ్రీదేవి ఊపిరందక ఉక్కిరిబిక్కిరవుతూ రాంబాబును ముందుకు తోసి నవ్వింది.

"ఆహాహా! వీటికేం తక్కువగాదు. పెళ్ళానికి పావలాపూలు తేలేని మనుషులకు పెళ్ళెందుకు" అంటూ లేచి నుంచుంది.

అమ్మయ్య.... బండి లైనోనే వుంది. పర్లేదనుకున్నాడు రాంబాబు.

"సారీ డార్లింగ్! ఈ భవదీయుడి కించిత్ పొరపాటును శ్రీగంటతో మన్నించి రాత్రికి తమ ప్రక్కనింత చోటిస్తే తమ పేరు చెప్పుకుని అగరొత్తులు వెలిగించుకుంటాడు" అంటూ మురిపెంగా కౌగిట్లో యిరికించుకున్నాడు.

శ్రీదేవి సుతారంగా తప్పించుకుని కిచెన్ రూంలోకి వెళ్ళి కవ్వింపుగా నవ్వింది.

మరునాడు ఆఫీసుకు బయలుదేరుతూ టేబుల్ ఫ్యాను ఆఫ్ చేయడానికి ముందుగదిలోనికి వచ్చాడు. వంటగదిలో శ్రీదేవి ఏదో పనిలో మునిగి వుంది.

"ఏవండోయ్ శ్రీవారూ! ఈ రోజయినా కాస్త పెందరాడే గూటికి రండి. జగదాంబలో కొత్త పిక్చరొచ్చిందట"

వంటింట్లోంచె ఆర్డరు జారీ చేసింది.


రాంబాబు ఏమీ మాట్లాడకుండా క్రాఫ్ సరిచేసుకుంటూ కాకతాళీయంగా క్యాలెండర్ కేసి చూసి ఆశ్చర్యపోయాడు.

మే 31 ఈ రోజేనన్నమాట! నాల్గురోజుల ముందే బర్త్‌డే పార్టీ అంటూ ఇన్విటేషనిచ్చింది స్టెనో రోజీ.

ఇప్పుడెలా? పోనీ పార్టీ మానేస్తేనో.... నోనో! ఇంకేమైనా వుందా?

ఇది ప్రెస్టేజీ ప్రాబ్లమ్. నలుగురి నోళ్ళలోనూ నానటం తన అభిమతం కాదు. పోనీ శ్రీదేవితో అసలు విషయం చెప్పేస్తే!

**ఎంత ఆలోచించినా అతని సమస్యకు సమాధానం దొరకలేదు. ఒంటరిగా మ్యాట్నీ ఎన్నడూ చూళ్ళేదు. పైగా ఈ వూర్లో బంధువులు స్నేహితులు కూడా ఎవరూ లేరు. వరండాలో ఎంతసేపని పచార్లు చేస్తూ ఎదురుచూస్తాడు. పైగా తలనొప్పివల్ల పర్మిషనడిగి వచ్చాడేమో.**



అమ్మో! ఇంకేమైనా వుందా? ప్రళయమై పోదూ... కరాళ ప్రభంజనమంతా కొంపలోనే వుంటుంది.

దేవిగారు ఇప్పట్నుంచే అలిగి గూడు ఎక్కి కూర్చుంటుంది.

సైకిల్ స్టాండు తీసి బయటకు నడిచాడు.

*  *  •  *

రాత్రి తొమ్మిదవుతుంది.

ఏదో సినిమా వదిలినట్లున్నారు. జనం గుంపులు గుంపులుగా వస్తూ చెదిరిపోతున్నారు.

రాంబాబు సైకిల్ ఆపి సిగరెట్ ప్యాకెట్ కొన్నాడు.

అతడి ఆలోచనల్లో శ్రీదేవి చోటు చేసుకుంది. తనకు ఏం సంజాయిషీ చెప్పాల్సి వస్తుందోనని ప్లాను వేస్తున్నాడు.

అసలు ఈ పార్టీ మధ్యలోనే వచ్చేయాలనుకున్నాడు. ఆఖర్లో సింహం గాడుకూడా జూలు దులుపుకుంటూ వచ్చి పార్టీని పొడిగించాడు. ఏదో పత్రికలో చదివాడు. సృష్టిలో అత్యంత సుందరమైంది 'డబ్బు' అని రాసాడొక రచయిత. కానీ చూస్తుంటే 'స్త్రీ' కూడా సుందరమైనదేననిపించింది. మధ్య మధ్యలో రోజీ జోక్ చేసినప్పుడల్లా సింహం గాడిమంచి శగ ఖంగాడి వరకూ శృతి కలిపి కంటిన్యూ చేసారు.

రాంబాబు సిగరెట్ విసిరి ఓ మలుపు తిరిగాడు. వెలగని స్ట్రీట్ లైట్ ముందున్న ఇంటి వద్ద ఆగాడు.

రాంబాబు వూహించినట్లు తలుపులు దగ్గర కేసియున్నాయి. కానీ గదిలో లైటు వెలుగుతోంది. దవి అలకపాన్పు ఎక్కలేదని అర్థమైంది. వసారాలో సైకిల్ లాక్ చేస్తూ కిటికీ లోంచి చూసాడు. శ్రీదేవి ఏదో పత్రిక తిరగేస్తూ ఆవులిస్తోంది.

రాంబాబు ఓ వెలికినవ్వు నవ్వుతూ గదిలోనికి అడుగుపెట్టాడు. శ్రీదేవి నవ్వలేదు సరికదా మాట్లాడకుండా ముఖం తిప్పుకుంది.

"మరే, ఇవాళ ఏం జరిగిందనుకున్నావు?.. చచ్చేంత పనయిందనుకో!.... ఆ పోలీసుల బారి నుంచి బయట పడేసరికి తిరిగి ప్రాణం వచ్చినంత పనయ్యిందంటే నమ్ము. పట్టపగల్లా లైట్లు వెలుగుతూంటే సైకిల్‌కి లైటులేదని పట్టుకుంటారెందుకో! .... హెడ్ కానిస్టబుల్ అప్పలకొండ వుండబట్టి ఇలా ఈ వేళ నీ ముందు మాట్లాడుతున్నానంటే నమ్ము. నీకూ తెలుసుగా ఆయన సంగతీ ఓసారి పేరంటానికి వాళ్ళింటికి వెళ్ళావు కదూ .... మంచితనంలో మొగుడూ పెళ్ళాలు పగలూ రాత్రీ పోటీ పడు

తుంటారుట" అంటూ లుంగీచుట్టుకుని ప్రక్కన చేరేడు

శ్రీదేవి విసురుగా లేచి వంటగదిలోనికి వెళ్ళింది.

రాంబాబు గుండె గుభేలుమంది. తన ఉపన్యాసమంతా ఎలక్షన్లలో మినిస్టర్ల వాగ్దానాల మూటయ్యేటట్టుంది.

పెరట్లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కొని వంట గదిలోనికి వచ్చాడు.

అన్నం వడ్డించి ఎదురు చూస్తోంది శ్రీదేవి.

"పార్టీ బాగా జరిగిందా" అంది శ్రీదేవి కూరవడ్డిస్తూ.

అన్నం కలుపుకుంటున్న వాడల్లా అవాక్కయి పోయాడు. కూర్చున్న పీట క్రింద టపాకాయలు పేలినట్టు ఫీలయ్యాడు రాంబాబు.

"నాకు తెలీదనుకున్నావా. అన్నయ్యగారు చెప్పారు" అంది నవ్వుతూ.

అన్నయ్య అని పిలవబడే ఆ శరభంగాడి మీద గొంతువరకూ కోపమొచ్చింది

ఛీ! ఆడంగి వెధవ. ప్రతి విషయమూ పెళ్ళానికి చెబుతాడు. ఆవిడ తైతక్కమంటూ వచ్చి దీనికి నూనెపోస్తుంది.

తను ఎన్నోసార్లు చెప్పాడు మగసిరిగా బ్రతికి మనసిపించుకోమని ఎన్నో ఉచిత సలహాలు ఇచ్చాడు. వీడు మారడు పిటీ, పిటీ

"మీటాలోచిస్తున్నారూ. మళ్ళీ పక్కొత్త ప్రణాళిక" అంది.

"అబ్బెబ్బే అదేంలేదు" అంటూ కంచంలో చేయికడిగేసాడు.

* * *

"అబ్బే... అది కాదు బ్రదర్. అవసరమొచ్చి ఓ ఫైవు కోసం మీ ఇంటికొచ్చా నువ్వులేవు. సిస్టరడిగిందని అదీ అంత సీరియస్ మేటర్ కాదని చెప్పా" అన్నాడు కాంటీన్‌లో కాఫీ చప్పరిస్తూ.

రాంబాబుకు ఒళ్ళుమండింది. పైగా ఏమీ ఎరగనట్టు సమర్ధించుకుంటున్నాడు

"చూడు మనం మగవాళ్ళం. ఎన్నెన్నో చేస్తుంటాం. లక్ష వ్యాపకాలుంటాయి. అన్ని విషయాలు ఆడవాళ్ళకి తెలియచ్చే గూడదు. నీకు ఫైవ్ కావాలన్నా, సిక్స్ కావాలన్నా నన్నడుగు. కొంపకి రాకు" అని కాలర్ సవరించుకుంటూ బయటకెళ్ళిపోయాడు రాంబాబు

శరభంగాడు అందరిలో అవమానము జరిగినట్లు మొహం పెట్టి అంతలో విచిత్రంగా నవ్వి ఎగిరి గంతేసాడు.

'మైడియర్ కామ్రేడ్స్' అంటూ అరిచాడు. ఎక్కడవాళ్ళక్కడ టిఫిన్ ప్లేట్లతో సహా చూటూ మూగారు.

"నా అనుమానం అక్షరాలా నిజమైంది. ఆఫీసవ్వంగానే రాంబాబుగాడు రోజీతో కలిసి గార్డెన్స్ కెళ్ళడమూ, పార్కులకెళ్ళటమూ గూర్చి గతంలో తమతో సవిస్తరంగా మనవి చేసుకున్నాను. అప్పుడు మీరంతా 'వీటోపవర్' నుపయోగించి నన్ను డౌన్ చేసారు ఇప్పుడు ఏమంటారు?" అన్నాడు గాల్లో చెయ్యెత్తి నవ్వుతూ.

'మరి ముగింపు ఏమిటి మహాశయా!' ఎవరో అన్నారు.

"మిగిలిన కథ వెండితెర మీద చూడండి" అని బెంచి దిగాడు శరభం.

క్యాలెండర్‌లో రెండు కాగితాలు వెనక్కి తిరిగాయి. రోజులు గడుస్తున్న కొద్దీ శ్రీదేవి మనస్సులో అనుమానపుబీజాలు అభివృద్ధి కాజొచ్చాయి. అప్పటికే శరభం నాలుగయిదు సార్లు పనిగట్టుకువచ్చి చాడీలు చెప్పటం జరిగింది.

పైగా రాంబాబు కూడా మునుపటిలా శ్రీదేవి అంటే అభిమానం, అనురాగం చూపించటంలేదు. ఆమె ప్రవర్తన రానురానూ అతడికి అసహ్యమేస్తోంది. భర్త అంటే గౌరవం లేకుండా మాట్లాడటం, నాలుగుమాటలంటే అన్నంమానేసి అలగటం అతడికి నచ్చలేదు. యిద్దరిలో తెగింపు ధోరణి కనిపిస్తోంది.

వారిద్దరి దాంపత్య జీవితం కూడా సవ్యంగా సాగటంలేదు. ఒకరి మవునం.... మరియొకరికి అనుమానం.... నిశ్శబ్దం. నిస్తేజంగా బ్రతుకుతూ యాంత్రికంగా జీవితాన్ని దొర్లించుకొస్తున్నారిద్దరూ.

ఇప్పుడు రాంబాబు యింటికి ఆలస్యంగా వచ్చినా అడిగేవారులేరు. ఆమె అలకలు తీర్చటానికి రాంబాబు సిద్ధంగాలేడు. వారిద్దరి మధ్య 'కోల్డ్ వార్' నడుస్తోంది. మగజాతి మీద ఆమెకు మొదటిసారిగా రోతపుట్టింది.

ఆ రోజు సాయంత్రం నాలుగయింది.




## సయిల్

"నాన్నా నువు ఆంగ్ల స్వబోధిని కొన్నావుగా నేనింక అన్నం తినను...." అన్నాడు చంటి.

"అదేమిట్రా! మరి ఏం తింటావు?" అడిగాడు తండ్రి.

"రైస్...." చెప్పాడు చంటి

—వి. మల్లిఖార్జునరావు (తెనాలి)


గోల్డన్ జర్దా

స్వచ్ఛమైన, మంచి సువాసన గల పొగాకుతో ఆరోగ్యప్రదంగా మిశ్రమంచేసి తయారుచేయబడినది

నిర్మాత: శ్రీ బాలాజి ప్రాడక్ట్స్

జనరల్ బజార్ సికిందరాబాద్ 3 ఫోన్: ఆఫీసు: 76410 ఫాక్టరీ: 74975



కుడితి

"రోజూ కుడితి తాగితే చెముడురాదని నా పరిశోధనలవల్ల తేలింది" .... అన్నాడు ప్రొఫెసర్ వెంకటేష్.

"ఎలా?" అడిగాడు గిరీశం.

"అవును. గేదెలింతవరకూ హియరింగ్ ఎయిడ్‌లు వాడిన దాఖలాలులేవు" అన్నాడు ప్రొఫెసర్ వెంకటేష్.

—కె.బి.ఎం. (నూజివీడు)

కుర్చీలో కూర్చుని ఆలోచిస్తున్న శ్రీదేవికి మెరుపులాంటి ఆలోచనవచ్చి క్షణంలో ముస్తాబయింది.

అసలు శరభంగాడు చెప్పింది నిజమేనా?.. నిప్పులేందే పొగపుట్టదంటారు. అదెంతవరకు నిజమో కళ్ళారాజూస్తే తెలుస్తుందిగా!... ఈరోజుతో అటో, యిటో తేలిపోతుంది.

రిక్షాను పిలిచి బేరమాడి ఎక్కింది. గమ్యం చేరువవుతూంటే ఆమెలో ఆందోళన అధికం కాజొచ్చింది. పార్క్ రోడ్‌ను దాటుకుంటూ ఓ మలుపు తిరిగి రిక్షా ఆగింది.

దూరంగా నుంచుని ఎవరితోనో మాట్లాడుతున్న శరభంగాడు శ్రీదేవిని చూసి సిగరెట్ పారేసి ఓ వెకిలినవ్వు విసిరి దగ్గరకొచ్చేడు.

శ్రీదేవి కంగారుగా అడిగింది.

"ఐయామ్ సారీ సిస్టర్!.... రాంబాబు, రోజీ గంట పర్మిషనడిగి వెళ్ళిపోయారే" అన్నాడు నవ్వుతూ.

శ్రీదేవి నెత్తిమీద పిడుగుపడ్డట్లయింది. అనుకున్నదంతా నిజమని ఋజువైంది. ఒక్కక్షణం అక్కడ నిలవలేక భారంగా అడుగులేస్తూ వచ్చి రిక్షాలో కూలబడింది.

* * *

"లేదు బాబూ!... నాకు తెలియదు" అంటూ బయటకొచ్చింది ప్రక్కింటి పార్వతమ్మగారు.

"అయినా నాకు చెప్పకుండా ఎక్కడకెళుతుంది?... పైగా యింటి తాళం చెవి కూడా యివ్వలేదు నాకు" అంది చేతులు చీరకొంగుకి తుడుచుకుంటూ.

రాంబాబు ముఖంలో నెత్తురుగడ్డకట్టింది. ఇంటికి వేస్తున్న తాళంకప్ప వెక్కిరిస్తోంది తన అశక్తతకు.

ఎంత ఆలోచించినా అతని సమస్యకు సమాధానం దొరకలేదు. ఒంటరిగా మ్యాట్నీలో ఎన్నడూ చూళ్ళేదు. పైగా ఈ వూర్లో బంధువులు, స్నేహితులు కూడా ఎవరూ లేరు.

వరండాలో ఎంతసేపని పచార్లుచేస్తూఎదురుచూస్తాడు. పైగా తలనొప్పివల్ల పర్మిషనడిగి వచ్చాడేమో తలభాగం తీవ్రస్థాయికిచేరుకుంది.

'శ్రీదేవీ.' పళ్ళనూరి ముందుకుసాగాడు వెనుక నవ్వులు వినిపించాయి

"ఏమోనమ్మా!... ఎక్కడికెళ్ళిందో?.... అయినా మొగుడొచ్చేవేళకదా. మరీ అంత తెగింపయితే ఎట్లాగమ్మా.... మాకాలంలో ఎరుగం యిటువంటివీ ..." నీటికుళాయి దగ్గర గాజులచేతులు ఘల్లుమంటూనవాయి. రాంబాబు కాండ్రించి వూసి సైకిలెక్కాడు.

పార్క్‌లో దీపాలు వెలిగాయి. జనం పలచబడసాగారు. రాంబాబు అందరికీ దూరంగా కూర్చున్నాడు. ఎవడో పల్లీలుఅమ్ముకుంటూ బిగ్గరగా అరుస్తూ దగ్గరకొస్తున్నాడు రాంబాబు తలఅడ్డంగా వూపుతూ అతణ్ణి పంపేసాడు.

రాంబాబు ఆలోచనలతో సతమతమవుతున్నాడు.

శ్రీదేవికి ఎవడన్నా బోయ్ ఫ్రెండున్నాడేమో .... తనకు తెలీకుండా ఎన్నాళ్ళనుంచి నడుస్తోందో ఈ వ్యవహారం!... రంకూ బొంకూ దాగవంటారుగానీ అదంతా పల్లెటూళ్ళనే. ఈ పట్నంలో ఎవరేం చేసినా ఎవరు పట్టించుకుంటారు? పక్కింటివాడి అడ్రస్సే సరిగా చెప్పరు.

జేబులుతడిమి నలిగినసిగరెట్ అంటించాడు గుండెలవరకూ పొగపీల్చి బయటకు వదలటంలో విఫలుడై దగ్గాడు.

కళ్ళు చెమర్చాయి. సిగరెట్ విసిరేసాడు.

శ్రీదేవి మొదట్నుంచీ అల్లారుముద్దుగా పెరిగింది. ఒక్కగానొక్క కూతురుకావడంతో మామయ్య కోరిందల్లా కాదనకుండా కోరికలు తీర్చాడు. పెంకి, మంకుతనాలు మొదట్నుంచీ ఆమెకున్నాయి. శ్రీదేవిని పెళ్ళాడటం మొదట్నుంచీ తనకు ఇష్టంలేదు. అత్తకూతురిని చేసుకుంటే పుట్టబోయే వారసులు అల్పాయుష్కులవుతారనీ పిరికివాళ్ళుగా, తెలివితక్కువగా తయారవుతారని ఎక్కడో చదివాడు. అయినా తనఅభిప్రాయాలను ఎవరూమన్నించలేదు మొదట్నుంచీ అనుకుంటున్న సంబంధమని నాన్న మంకుపట్టాడు. కొన్ని ఆర్థికపరిస్థితులవల్లకూడా తను ఈ వివాహానికి తలవంచక తప్పలేదు అటువంటి శ్రీదేవి........ ఈనాడు




ఎవడితోనో ఎక్కడో కోపంగా రాంబాబు చేతి కందిన పచ్చిక పెరికాడు.

వీధిలో జనసంచారంలేదు. దూరంగా ఎక్కడో కుక్కలు పోట్లాడుకుంటున్నాయి. ఇంటివరకూ వచ్చిన రాంబాబుకు లోనికి వెళ్ళ బుద్ధికాలేదు. ఎప్పటిలానే తలుపులు దగ్గరకు వేసియున్నాయి.

సైకిల్ శబ్దానికి శ్రీదేవి వీక్లీపుచ్చుకుని బయటకొచ్చింది. రాంబాబు ఏదో అనబో యాడు. అంతలో శ్రీదేవి అందుకుంది.

"మీరు ఐదింటికే వచ్చారటగా నేను గుడి కెళ్ళేటప్పుడు పిన్నిగారికి తాళం ఇవ్వటం మరి చాను" అంది సంజాయిషీగా.

"నీకు మొగుడనేవాడు ఒకడున్నాడని తెలుసా" బట్టలు మార్చుకుంటూ అన్నాడు.

"అంటే మీ ఉద్దేశ్యం ?"

"ఎన్నడూలేని ఈవింత మొక్కుబడులేవిటి హద్దుపొద్దూలేకుండా తిరగడమేమిటి ?"

"కొన్ని కసాయి హృదయాల్ని కరిగించ టానికి మానవప్రయత్నం చాలదని"

"శ్రీదేవీ" అరిచాడు రాంబాబు.

శ్రీదేవి ఉలిక్కిపడింది. అప్పటికే చుట్టు పక్కలవాళ్ళు గోడలదగ్గరచేరి గుసగుసలాడు కుంటున్నారు.

నేను కసాయిగాప్రవర్తిస్తున్నానా! చెప్పవే" అంటూ ముందుకు అడుగేసాడు.

శ్రీదేవి తలొంచుకుని నేలచూపులుచూస్తూ "అది మీ హృదయాన్నడగండి...ఎవరు బాధ్యతల్ని సక్రమంగా నెరవేరుస్తున్నారో"

"అంటే" రెట్టించాడు రాంబాబు.

అతడి దడకండగం కోపంతో బిగుసుకు పోయింది.

"ఆత్మవంచన చేసుకోకండి. ఇవ్వాళ మీ సంగతంతా తెలిసింది" అంది రోషంగా శ్రీదేవి.

అంతే శ్రీదేవి చెంపచెళ్ళుమంది.

చేతిలోనున్నవీక్లీ దూరంగా పడింది. ఆమె ముందుకు తూలిపడబోయి తమాయించుకుంది. ఊహించని పరిణామానికి ఆశ్చర్యబోయింది.

రాంబాబు ఏమీజరగనట్లు టవల్ భుజానేసు కుని బాత్‌రూంవైపు నడిచాడు

ఎదురుగానున్న నిలువుటద్దంలో శ్రీదేవి ప్రతిబింబం కనిపిస్తోంది. కందిన బుగ్గ ఎర్రగా మారి ఆమె అశక్తతకు ఆనవాలుగా నిలిచింది.

ఆఖరుకు ఇలా దిగజారాడా ? పెళ్ళాంమీద చేయిచేసుకోడం గొప్పతనమనుకుంటున్నాడా ? ఇంతవరకూ కన్నవారు పల్లెత్తుమాటనలేదు.

ఏవిటతని ధీమా ?

ఒకపక్క చేయాల్సిందిచేస్తూ తడిగుడ్డలతో గొంతులుకోస్తూ తప్పంతా నామీద రుద్దుతాడేం ఏం మనిషి ? ఛీ....పశువు....

శ్రీదేవి వెక్కుతూ రాత్రంతా ఆలోచించింది

రాంబాబు కూడా రెండు పెట్టెల సిగరెట్లుతగ లేసి ఒక నిర్ణయానికొచ్చాడు. శ్రీదేవి రంకు తనాన్ని పసిగట్టి ఆమె ప్రియుడెవడో తెలుసు కోవాలనుకున్నాడు సరిగ్గా అదేసమయంలో శ్రీదేవికూడా అటువంటి నిర్ణయానికేవచ్చింది.

మరుసటిరోజు సాయంత్రం సింహంగాడిని

పిల్ల లేరు

—ఉత్తమ్





## ప్రేమలేఖ

సినిమా నిర్మాత నీలకంఠం కూతురు నీలిమ ఓ ప్రేమలేఖ రాసింది. అది ఇలా వుంది.

"రవీ! నీ సెవెంటీ ఎమ్. ఎమ్. లాంటి హృదయాలు నా థర్టీఫైవ్ ఎమ్. ఎమ్. హృదయానికి కాస్త చోటిస్తే సినిమా స్కోప్‌లాంటి ఇల్లు కట్టుకుని ఈస్ట్‌మన్ కలర్ కలలు. సిక్స్‌టీన్ ఎమ్. ఎమ్. పాపాయిని కని హాయిగా వుందాం."

—సి. హెచ్. లక్ష్మిప్రియ (నందిగామ)

ప్రాధేయపడి వర్మిషనడిగి బయటపడ్డాడు రాంబాబు. రాత్రంతా ఆలోచించి మలచుకున్న ప్లానుకాబట్టి సైకిల్ ఇంటిదగ్గరే వదిలేసి ఆఫీసుకు సిటీబస్ ఎక్కివచ్చాడు.

పెద్దపెద్ద అంగలేసుకుంటూ ఇంటికిచేరాడు. అప్పటికి ఇంకా నాలుగవలేదు. దూరంగా ఎక్కడో రేడియోలో పాటలువస్తున్నాయి. కుళాయిదగర ఖాళీబిందెలున్నాయిగానీ ఇంకా ఎవరూ రాలేదు.

ఒక్కసారి నలువైపులా కలయజూసి దొంగలా వరండాలోనికి వచ్చాడు. శ్రీదేవి స్నానంచేస్తున్నట్లుంది. తలుపుగడియ లోనికి పెట్టివుంది. రాంబాబు అడుగులో అడుగేసు కుంటూ పిల్లిలా పెరటివైపు నడిచాడు.

ఇంకా శ్రీదేవి స్నానం పూర్తికానట్లుంది. నీళ్ళశబ్దమూ, బిందెశబ్దమూ వినబడుతున్నాయి. మరొక్కసారి చుట్టూచూశాడు.

నెమ్మదిగాఅడుగేసుకుంటూ లోనికిదూరాడు అటూఇటూచూసి ఎక్కడదాగాలో తెలియక కంగారుగా స్టోర్‌రూంలోనికి దూరి తలుపేసు కున్నాడు.

స్టోర్ రూం అంతా గలీజుగా వుంది.

ఎక్కడ వస్తువులక్కడ చెల్లాచెదురుగా పడియున్నాయి. గదిలో ఎలుకలు స్వైర విహారం చేస్తూ తమాషాగా చూస్తున్నాయి.

రాంబాబు తలంతా బూజు అంటుకుంది.

ఇంతలో చప్పుడవడంతో తలుపు సందు లోంచి చూశాడు.

శ్రీదేవి బట్టలు మార్చుకుంటోంది. చకచకా చీర చుట్టుకుని కుచ్చెళ్ళు సవరించుకుంది. పౌడర్ ముఖానికద్దుకుంటూ ఒక్క క్షణంలో ముస్తాబు అయింది.

'డర్టీ బిచ్ ఎవడికోసమే ఈ సింగారం? ఈరోజు ఎలాగైనా నీ అంతుకనుక్కుంటాను'

రాంబాబు పళ్ళు నూరాడు ముఖమంతా చెమట్లు కమ్మేసాయి గదిలో గాలి ఆడటం లేదు. రాంబాబు చిందులు తొక్కుతూ నాట్య ప్రదర్శన చేయసాగాడు.

అంతలో శ్రీదేవి తలుపులు బిగించి తాళం వేసింది. ఆమె అడుగుల సవ్వడి దూరమవటంతో రాంబాబు స్టోర్ రూంలోంచి బయట కొచ్చాడు. ఆమె ఎక్కడికి వెళ్ళి వుంటుందో వూహించితేనే ఒళ్ళు మండుకొస్తోందతనికి. ఎప్పుడొస్తుందో ఏమో, ఎన్ని గంటలో ఈ శిక్ష...?

రాంబాబు చిరాకుపడసాగాడు. అంతలో అతనికి మెరుపులాంటి ఆలోచన వచ్చింది.

శ్రీదేవి సూట్‌కేసు తెరిచాడు. అంతా క్రిందుమీదులు చేసి బాధగా పెదవి విరిచాడు. దాని ప్రియుడికి సంబంధించిన లవ్ లెటర్స్ గానీ, ప్రజెంటేషన్సుగానీ కనిపించలేదు.

స్వంత యిల్లు అతని పాలిట చెరసాలైంది. పంజరంలో పక్షిలా బోనులో సింహంలా తెగ యిబ్బందిపడిపోయాడు.

ఓ అరగంట గడిచిన తర్వాత అలికిడి అవ్వటంతో ఫ్యాను గాలికి కునికిపాట్లు పడుతున్నవాడల్లా స్టోర్ రూంలోనికి పరిగెత్తాడు.

శ్రీదేవి తలుపు తెరుస్తూ హేండ్ బ్యాగ్ విసిరికొట్టి బాత్‌రూంకేసి నడిచింది. ఇంతలో రాంబాబు స్టోర్ రూంలోంచి బయటకొచ్చి, టేబుల్ క్రింద పడియున్న హేండ్ బ్యాగ్ అందుకుని వెతుకుతున్నాడు.

ఇంతలో శ్రీదేవి తిరిగివచ్చి రాంబాబును చూసి ఆశ్చర్యపోయింది. రాంబాబు వికృతంగా నవ్వాడు.

"యూ డర్టీ బిచ్! నీ రంకుతనం బయట పడిందే.....ఎవడే వాడు? ఎన్నాళ్ళనుంచి సాగుతుంది ఈ వ్యవహారం" అంటూ ఆమె మెడ పట్టుకున్నాడు.

శ్రీదేవి రెండు నిముషాలు రాంబాబుతో పెనుగులాడి వెనక్కు తోసింది. రాంబాబు మోచేయి స్వల్పంగా గాయమైంది. అయినా సర్దుకుని లేచి ముందుకడుగు వేశాడు.

"డర్టీ రోగ్! నువ్వూ ఒక భర్తవేనా? నీ నిజస్వరూపం తెలిసినుకున్నావా? నీలాంటి వాడితో కాపురం చేసేకంటే చావడం మేలురు" అంటూ వెనక్కి తిరిగి సూట్‌కేసువద్దకు నడిచింది.

రాంబాబు పళ్ళు బిగించి, ముందుకు వచ్చి ఆమె రెండు చెంపల్ని ఛెళ్ళు మనిపించాడు.

శ్రీదేవి కోపంగా, రోషంగా కాండ్రించి రాంబాబు ముఖంమీద వూసింది. అతడు తుడుచుకుని ముందుకు వచ్చాడు.

"ఆగు! దగ్గరకు రాకు ... ఈనాటితో నీకూ నాకూ ఎటువంటి సంబంధమూ లేదు. నీకూ సంసారానికి గుడ్ బై!" అని సూట్ కేస్ పట్టుకుని బయటకొచ్చింది.

అప్పటికే జనమంతా టిక్కెట్లు లేకుండా సినిమా చూస్తున్నట్లు మౌనంగా వున్నారు.

శ్రీదేవి సూట్ కేస్ పట్టుకుని రిక్షా ఎక్కడంతో జనంలో చిన్న కలకలం చెలరేగింది. కొందరు ముందుకు వచ్చి రాంబుకు సర్ది చెప్ప బోయారు.

రాంబాబు వెనక్కు తిరిగి లోనికి వెళ్ళి తలుపు బిగించుకున్నాడు. అప్పటికే శ్రీదేవి ఎక్కిన రిక్షా వీధి మలుపు తిరగడంతో జనం మెల్లగా కదలసాగారు. ✻


★

# నర్సరీ టీచర్స్ ట్రైనింగ్

**అర్హత (10th/Matric)**

**పోస్టల్/ఓరల్ శిక్షణ**

**ప్రాస్పెక్టస్ రు. 4/-**

# S. V. TUTORIALS

**GUNTUR-522006.**

## దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఇన్‌స్టిట్యూట్

హైదరాబాదు 500661

GOVT. Regd. 1172/82

పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ పట్టభద్రులు మరియు అనుభవజ్ఞులయిన కళాకారులచే శాస్త్రీయ బోధనా పద్ధతులలో నిర్వహించబడుతున్న సంస్థ.

ఫిలిం యాక్టింగ్ డిప్లమా కోర్సులో శిక్షణకై యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చును.

వయస్సు: 18 సంవత్సరములపైన

కనీస విద్యార్హత: 10 వ తరగతి పాస్

శిక్షణకాలం: 6 నెలలు.

ప్రోస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములకై రూ 10/- ఇన్‌స్టిట్యూట్ పేర క్రాస్ చేయబడిన పోస్టలు ఆర్డరు లేక మనియార్డరుగాని ఈ క్రింది అడ్రస్ నుండి పొందవచ్చును.

పూర్తిచేసిన దరఖాస్తులు చేరవల్సిన గడువుకాలం జూలై 31, 1982 వరకు పొడిగించడమైంది.

డైరక్టర్
దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఇన్‌స్టిట్యూట్
సి—99, వనస్థలి పురం,
హైదరాబాదు - 500661.